GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 3456 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం : ఆగస్టు-08-2024 | పేజీలు : 3

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

**టీ మీడియా, ఆగస్టు 7, న్యూఢిల్లీ :**



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. వయనాడ్ కొండచరియలు విరిగిపడిన ఘటనను జాతీయ విపత్తగా ప్రకటించాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. నష్టపరిహారాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. అందరూ ఐక్యంగా సాయం అందించేందుకు ముందుకు వచ్చారని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన రోడ్లు తెగిపోయాయి. సహాయక బృందాలు ఆయా ప్రాంతాలకు చేరుకోవడం అసాధ్యం. ఇది పెను విషాదమని అన్నారు. మౌలికసదుపాయాలు, బాధితులకు సాయం అందించేందుకు వయనాడ్‌కు సమగ్ర పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు.

# ఫ్యూచర్ సిటీ ఇండియాకు కొత్త చిరునామా తెలంగాణ

- పెట్టుబడులకు అపారమైన అవకాశాలు
- పరిశ్రమల అవసరాలు అనుగుణంగా నూతన పారిశ్రామిక విధానం
- పారిశ్రామిక వేత్తలతో సీయం రౌండ్ టేబుల్

**టీ మీడియా, ఆగస్టు 7,న్యూయార్క్:**





తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలున్నాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల అవసరాలు, అభిరుచికి అనుగుణంగా తమ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని ప్రకటించారు.అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్ అక్కడ పారిశ్రామిక వేత్తలతో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఫార్మా, ఐటీ, టెక్నాలజీ, ఈవీ, బయోటెక్, షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఛైర్‌పర్సన్‌లు, సీఈవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా హైదరాబాద్తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామిక క్లస్టర్లుగా విభజించి, అభివృద్ధి చేసేందుకు రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలు, తెలంగాణ చరిత్రపై ముఖ్యమంత్రి ప్రజంటేషన్ ఇచ్చారు అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ తెలంగాణలో ఉన్నాయని, చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమని అన్నారు.

### తెలంగాణ అంటేనే వ్యాపారం..

తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను ఈ సందర్భంగా సీఎం వివరించారు. త్వరలోనే హైదరాబాద్లో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇది భారత దేశపు భవిష్యత్తుకు చిరునామాగా నిలుస్తుందని అభిప్రాయ పడ్డారు.దేశంలోనే జీరో కార్బన్ సిటీ ఇక్కడ ఏర్పడతుందని అన్నారు. ఫ్యూచర్ సిటీలో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్తో పాటు, మెడికల్, టూరిజం, స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధితో పాటు పరిశ్రమలకు సిరుల పంట పండిస్తుందని అభిప్రాయపడ్డారు.

తెలంగాణలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణను సులభతరం చేస్తామని సీఎం ప్రకటించారు. అటువంటి సరికొత్త ఆలోచనలతోనే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు.తన మనసులోని మాటలతో పాటు తమ ప్రభుత్వం ఏం కోరుకుంటుందో.. తన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలేమిటో వెల్లడిస్తానంటూ అందరినీ ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి హెూదాలో ఇది తన మొదటి అమెరికా పర్యటన అని.. ఇక్కడి నుంచి వీలైనన్ని పెట్టుబడులు తెలంగాణకు తీసుకెళ్లాలలన్నదే తన లక్ష్యమని ప్రకటించారుపెట్టుబడుల గమ్యస్థానంగా దేశంలోనే అందరినీ ఆకర్షిస్తున్న తెలంగాణకు ఉన్న అనుకూలతలన్నింటినీ ముఖ్యమంత్రి ఈ సందర్భంగా వివరించారు. ఇప్పటికే సాఫ్ట్‌వేర్, లైఫ్-సైన్స్, ఫార్మా రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలలో బలమైన పునాదులు వేసుకుందని చెప్పారు.కోవిడ్ను అధిగమించేందుకు మిలియన్ల కొద్దీ వ్యాక్సిన్‌లను తయారు చేసి ప్రపంచానికి సాయం చేసిందని అన్నారు. తెలంగాణలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని, అద్భుతమైన ప్రతిభ సంపద సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమమైన మద్దతును అందిస్తుందని ప్రకటించారు.నిజాంలు నిర్మించిన 425 సంవత్సరాల పురాతనమైన హైదరాబాద్, ఇంచుమించుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో సమకాలీనంగా ఉండటం ఆసక్తి రేపుతోందని అన్నారు. అభిరుచితో పాటు అద్భుతమైన దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఒకసారి తెలంగాణకు రావాలని, హైదరాబాద్ నగరాన్ని సందర్శించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.హైదరాబాద్లో ఉన్న అనుకూలతలతో పాటు అక్కడున్న అవకాశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కలిసికట్టుగా గొప్ప భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు.తెలంగాణను చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి దార్శనికతను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు వివరించారు.

ప్రపంచంలోనే టాప్ టెన్ సిటీల్లో ఒకటిగా హైదరాబాద్ను అభివృద్ధి చేస్తామని, ఆ దిశగా రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించారు. ఈ సమావేశం తెలంగాణలో కొత్త పెట్టుబడులకు మరింత ఊతమిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.కార్నింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాల్డ్ వెర్క్మెరెన్, కేకేఆర్ పార్టనర్ దినేష్ పలివాల్, సిగ్నా ఇంటర్నేషనల్ పబ్లిక్ పాలసీ హెడ్ ఎక్రమ్ సర్వర్, న్యూజెర్సీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బిల్ నూనన్, సేఫ్‌సీ గ్రూప్ ఛైర్మన్ ఎస్వీ అంచన్, టిల్మాన్ హెూల్డింగ్స్ ఛైర్మన్ సంజీవ్ అహుజా, అమ్నీల్ ఫార్మా కో సీఈవో చింటూ పటేల్, జేపీ మోర్గాన్ చేజ్ ఈడీ రవి లోచన్ పోలా, ఆక్వాటెక్ వైస్ ప్రెసిడెంట్ (ఫైనాన్స్) సుబ్బారావు, యాక్సెంచర్ ఎండీ అమిత్కుమార్, డెలాయిట్ ఎండీ పునిత్ లోచన్, హాబిట్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వీర బుద్ధి, బీఎన్వై మెల్లన్ ఎండీ అట్లూరి, పేస్ యూనివర్సిటీ డీన్ డా. జోనాథన్ హిల్, అకుజెన్ చీఫ్ సైంటిఫిక్ హెడ్ అరుణ్ ఉపాధ్యాయ, ఎస్ అండ్ పీ గ్లోబల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ స్వామి కొచ్చెర్లకోట, ఇంటర్కాంటినెంటల్ ఎక్స్ఛేంజ్ ఎండీ అశ్విని పన్సే ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## రైతు రుణాల రీ షెడ్యూల్ పేరుతో భారీ మోసం..

- లక్షలు దోచేసిన బ్యాంక్ ఉద్యోగి..!

**టీ మీడియా, ఆగస్టు 7, నాగర్ కర్నూల్:**



బ్యాంకును నమ్మి వచ్చే ఖాతాదారుల సొమ్ము ఆ బ్యాంక్ లోనే అక్రమార్కులు స్వాహా చేసేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను టార్గెట్ చేసుకుని కుచ్చుటోపి పెట్టేశారు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసై గుట్టుగా ఖాతాదారుల సొమ్మును లక్షల రూపాయలు స్వంతంగా వాడుకున్నాడు. బ్యాంక్‌లో పనిచేసే బిజినెస్ కోఆర్డినేటర్. విషయం తెలుసుకున్న బ్యాంక్ ఖాతాదారులు లబోదిబోమంటున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం పెద్దకార్పాముల గ్రామంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో ఖాతాదారులను మోసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. బ్యాంక్‌లో బిజినెస్ కరస్పాండెంట్ గా పనిచేస్తున్న దేవేందర్ అనే వ్యక్తి అమాయక ఖాతాదారుల సొమ్మును హాంఫట్ చేశాడు. గ్రామాల నుంచి వచ్చే నిరక్షరాస్యులైన కస్టమర్స్ ను మోసం చేస్తూ వారి సొమ్మును సొంతానికి వాడుకున్నాడు. ఆన్ లైన్ గేమ్స్ కు బానిసై ఖాతాదారుల రుణాలను నొక్కేశాడు.బంగారు రుణాలు, క్రాప్ లోన్లను అసరాగా చేసుకొని లక్షల రూపాయలు మాయం చేశాడు దేవేందర్. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఖాతాదారులకు మాయమాటలు చెప్పి వారికి సహాయం చేసినట్లుగా నటించి వారి సొమ్మును మింగేశాడు. పూర్తిగా రుణాలు చెల్లించే రుణాలను రీ షెడ్యుల్ చేసి ఆ రుణాన్ని తన్నుకుపోయిన ఘటనలు చాలానే వెలుగు చూశాయి. బ్యాంక్ అధికారులకు సంబంధించిన ఐడిలు ప్రైవేటు వ్యక్తిగా ఉన్న బిజినెస్ కో ఆర్డినేటర్ కు ఇవ్వడం ద్వారా అమాయక ప్రజలను ఈజీగా బురిడీ కొట్టించాడు.

**రైతులకు తెలియకుండానే లోన్ల రీ షెడ్యుల్:**

గత ప్రభుత్వంలో రుణ మాఫీ పొందిన ఒక రైతు%ా% మిగిలిన రూ.12 వేల రూపాయలు కట్టి రుణం మొత్తం పూర్తిగా చెల్లించాడు. అయితే మళ్ళీ ఋణం కావాలని కోరగా అన్ని కాగితాలపై సంతకాలు చేయించుకున్నారు. మేనేజర్ లేడు తర్వాత ఇస్తాం అన్నారు. చివరికి వివిధ కారణాలు చెప్పి అతనికి రుణానికి సంబంధించిన సొమ్ము ఇవ్వలేదు. కొద్ది రోజుల తర్వాత బ్యాంక్ మేనేజర్ ను కలిస్తే ఋణం తీసుకుని మళ్ళీ ఋణం తీసుకోవడానికి ఎలా వచ్చావని అడిగారు. అయితే ఘటనలో బిజినెస్ కో ఆర్డినేటర్ దేవేందర్ మొత్తం లక్ష రూపాయలు డ్రా చేసుకున్నాడు.ఇలా చాలా మంది రైతులకు వివిధ కారణాలు చెప్పి వారి రుణాలను నొక్కేసాడు. తమ రుణాల సొమ్మును తన్నుకుపోయిన దేవేందర్ పై పోలీసులను ఆశ్రయించారు రైతులు, ఖాతాదారులు. బ్యాంక్ లో జరిగిన స్కాం కు సంబంధించి పూర్తి వివరాలు అందించారు. దీంతో ఘటనపై కొల్లాపూర్ సీఐ నేతృత్వంలో ప్రాథమిక విచారణ చేస్తున్నారు. పలువురు బ్యాంక్ సిబ్బందిని పిలిచి వివరాలు తెలుసుకున్నారు. కేసుపై పూర్తి అవగాహన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేయనున్నారు.బిజినెస్ కో ఆర్డినేటర్ గా పనిచేస్తున్న దేవేందర్ కు బ్యాంక్ సిబ్బంది సహకారం అందించినట్లు తెలుస్తోంది. వ్యవహారంపై లోతుగా విచారణ చేస్తే పలువురు బ్యాంక్ సిబ్బంది గుట్టు రట్టయ్యే అవకాశం ఉందని ఖాతాదారులు చెబుతున్నారు.



## 217, 144 జీవోలు రద్దు

- జగన్ బొమ్మలు చెరిపివేత
- అక్టోబర్ నుంచి కొత్త లిక్కర్ పాలసీ
- ఏపీ క్యాబినెట్ కీలక నిర్ణయాలు

**టీ మీడియా, ఆగస్టు 7,అమరావతి:**

ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు తెలియజేశారు. మావోయిస్టు పార్టీలపై మరో ఏడాది నిషేధం పొడిగించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం జారీ చేసిన 217, 144 జీవోలను రద్దు చేశామన్నారు. గ్రామాల్లో చెరువులను, కుంటలను బహిరంగ వేలం వేయాలని గత ప్రభుత్వం నిర్ణయించిందని%ా% మత్స్యకారులకు నష్టం చేసేలా జీవోలు జారీ చేసిందన్నారు. మత్స్యకారుల సంక్షేమం, జీవన ప్రమాణాలు పెంచడం, మత్స్య సంపద పెంచే అంశంపై అధ్యయనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు.రాష్ట్రంలో అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం విధానం అమల్లోకి తెస్తామన్నారు. ఇకపై ప్రముఖ బ్రాండ్లను ఏపీ మార్కెట్ లోకి తీసుకొస్తామన్నారు. అలాగే మద్యం ధరలు తగ్గిస్తామన్నారు. 3 నెలల పాటు విచారణ పూర్తయ్యేంత వరకు 22-ఏ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపేస్తామన్నారు మంత్రి పార్థసారథి. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు

మిగతా 3లో..

## రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్...

- తెలంగాణ కాంగ్రెస్ మదిలో ఉన్నదెవరు..?

**టీ మీడియా, ఆగస్టు 7, ఢిల్లీ:**




రాజ్యసభ ఉప ఎన్నికలకు షెడ్యూడ్ రిలీజైంది. ఖాళీ అయిన 12 స్థానాలకు షెడ్యూల్ విడులైంది. తొమ్మిది రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు సెప్టెంబర్ 3 న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం బుధవారం వెల్లడించింది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఆగస్టు 26-27 గా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఆగస్టు 14న రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఎన్నికల పత్రాల దాఖలుకు ఆగస్టు 21 చివరి తేదీ అని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తెలిపింది. కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా సహా పలువురు సిట్టింగ్ సభ్యులు లోక్‌సభకు ఎన్నికైన తర్వాత పది స్థానాలు ఖాళీ అయ్యాయి. దీంతోపాటు సభ్యులు రాజీనామా చేయడంతో రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి. 12 సీట్లలో.. అస్సాం, బీహార్, మహారాష్ట్ర నుంచి రెండు చొప్పున.. హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, తెలంగాణ, ఒడిశా నుంచి ఒకటి చొప్పున సీట్లు ఉన్నాయి.. ఈసీ ప్రకటన ప్రకారం, ప్రతి రాజ్యసభ స్థానానికి వేర్వేరుగా సెప్టెంబర్ 3న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు.

### తెలంగాణ నుంచి ఛాన్స్ ఎవరికి..

ఇదిలాఉంటే.. రాజ్యసభ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదలవ్వడంతో తెలంగాణలో మళ్లీ రాజకీయాలు వేడెక్కాయి.. ఇటీవలె కాంగ్రెస్‌లోకి వెళ్లిన కే కేశవరావు (కేకే).. పదవికి రాజీనామా చేయడంతో తెలంగాణలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఇప్పుడా ఒక్క స్థానమే హాట్ టాపిక్‌గా మారింది. కేకే స్థానంలో ఎవరికి ఆ సీటును కేటాయిస్తారు..? సీనియర్లకు ఛాన్స్ ఇస్తారా..? తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం ఆలోచిస్తోంది%ా%? అసలు హైకమాండ్ మదిలో ఏముంది..? అన్న అంశాలపై చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు ఏఐసీసీ అధికార ప్రతినిధి, సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్‌మను సింఘ్వికి ఆ సీటు ఇవ్వడం ఖాయమంటూ తెగ ప్రచారం జరుగుతోంది. పార్టీ హైకమాండ్ ఆయనకు దాదాపుగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఢిల్లీ పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఇటీవల హిమాచల్‌ప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి జరిగిన ఎన్నికలో అభిషేక్ సింఘ్వీ అనుకోకుండా ఓటమి పాలయ్యారు. దీంతో ఆయనను మరో చోట నుంచి పెద్దల సభకు పంపాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## 205 మంది భారతీయుల తరలింపు

**టీ మీడియా, ఆగస్టు 7,ఢాకా :**



బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత నెలకొనడంతో అక్కడి నుండి భారతీయలను తరలించేందుకు ఎయిరిండియా, ఇండిగో ప్రత్యేక విమానాలను నడుపుతోంది. ఇప్పటి వరకు 400 మంది ప్రజలను భారత్‌కు తీసుకువచ్చినట్లు తెలిపాయి. ఆరుగురు నవజాత శిశువులు సహా 205 మందిని బుధవారం ప్రత్యేక విమానంలో ఢాకా నుండి న్యూఢిల్లీకి తీసుకువచ్చినట్లు ఓ అధికారి తెలిపారు.బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం పార్లమెంటును రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

**20 మంది అవామీ లీగ్ నేతలు మృతి**

బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌కు చెందిన 20 మంది మరణించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకు అవామీ లీగ్ నేతలతో సహా 29 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా తెలిపింది. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి సోమవారం దేశం విడిచి వెళ్లిన తర్వాత ఈ మరణాలు సంభవించాయని స్థానిక మీడియా నివేదించింది.

## ప్రశాంతంగా ముగిసిన సింగరేణి ఉద్యోగ పరీక్షలు

**టీ మీడియా, ఆగస్టు 7హైదరాబాద్ :**



సింగరేణి లో 327 ఎక్స్ టర్నల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 6, 7 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. మేనేజ్ మెంట్ ట్రెయినీ( ఈ అండ్ ఎం) -42 పోస్టులకు, మేనేజ్ మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్)-07 పోస్టులకు, జేఎంఈటీ-100, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(మెకానికల్)-09, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్)-24, ఫిట్టర్ ట్రెయినీ-47, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ-98 పోస్టులకు పరీక్షలు పూర్తయ్యాయన్నారు.రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 32 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా.. 29,291 మంది హాజరైనట్లు తెలిపారు. 84 శాతం హాజరు నమోదైందన్నారు. వారం రోజుల్లో ప్రాథమిక కీ విడుదల చేస్తామని.. దానిపై అభ్యంతరాలను స్వీకరించడానికి గడువును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.గత నెల 20, 21వ తేదీల్లో 272 పోస్టులకు, తాజాగా 327 పోస్టులకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించడంతో ఈ ఏడాది సింగరేణి ఆధ్వర్యంలో నిర్దేశించుకున్న 599 ఎక్స్ టర్నల్ పోస్టులకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయన్నారు.

ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సి సి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు బలరామ్ ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారుపరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు

**పోస్టుల వారీగా అభ్యర్థుల హాజరు ఇలా..**

అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్) పోస్టు కు 3491 , జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రెయినీ పోస్టులకు 5001 మంది, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ పోస్టుకు 5539 మంది, ఫిట్టర్ పోస్టుకు 3666 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఈ అండ్ ఎం) పోస్టుకు 7965 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్) పోస్టుకు 1708 మంది, అసిస్టెంట్ ఫోర్మెన్ (మెకానికల్) పోస్టుకు 1921 మంది హాజరయ్యారు.

## చారిత్రాత్మక రాజభవనానికి పొంచి ఉన్న ప్రమాదం

2లో..

# చారిత్రాత్మక రాజభవనానికి పొంచి ఉన్న ప్రమాదం


**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
ప్రమాదంలో వనపర్తి రాజప్రసాదం. నడుము లోతు నీళ్లలో పాలిటెక్నిక్ కళాశాల పునాది. రాజ భవన్ పై నీలి నీడలు. రాష్ట్రానికి వన్నెతెచ్చిన పాలిటెక్నిక్ కళాశాల భవనం ప్రమాదంలోకి. రోడ్డు ఎత్తుగా వేయడం వలన వర్షపు నీరు నేల మాలిగలోకి, పునాది దగ్గర లోపలికి పోవడంతో కుంగిపోయే అవకాశం. చారిత్రాత్మక భవనం కూలిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయం తెలిసి హుటాహుటిన అక్కడికి వెళ్లిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ బుధవారం పరిశీలించి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలంగా రాజభవనాన్ని రక్షించాలని ఐక్యవేదిక పోరాటం చేసి విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణకి వినతిపత్రం ఇచ్చి వారి ద్వారా ఆర్థిక శాఖకు ఎస్టిమేట్ పంపించడం జరిగింది. దానితో మాజీ మంత్రి 22 కోట్లు మంజూరు చేయించారు. అప్పుడు టెండర్లు వేశారు. ప్రభుత్వం మారిన తరువాత అవి రద్దు చేస్తూ కొత్త జీవో బై నెంబర్ తో కొత్త జీవో తెచ్చానని ఎమ్మెల్యే మెగా రెడ్డి కూడా త్వరలో పనులు స్టార్ట్ చేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు చేయకపోవడంతో రాజభవనము ప్రమాదంలో పడింది. కనుక వెంటనే పనులు మొదలు పెట్టి రాజ భవనాన్ని కాపాడి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రెండవ ర్యాంకు తెచ్చుకున్న పాలి టెక్నిక్ కళాశాల ఈరోజు దినస్థితిలో ఉండి హాస్టల్లు లేక విద్యార్థులు వెనుతిరుగుతున్నా పట్టించుకోని నాధుడు లేక అల్లాడుతుంది. ఈ పరిస్థితికి కారణం పాలకులు అధికారులు అని ప్రజలు ఘంటా పదంగా చెప్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, శివకుమార్, రమేష్, బాలు, గౌనికాడి యాదయ్య పాల్గొన్నారు వీటితోపాటు కళాశాల స్టాప్ కూడా పరిశీలించడం జరిగింది.





## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీని సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి


**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణ నూతన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదుర్ల.చిన్న,ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సోనాయిల.గోవిందులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులసంఘాలు ఐక్యతతో పనిచేసి జాతిఅభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నాయి బ్రాహ్మణలకు కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక రాయితీలు కలిగిన సంక్షేమ పథకాలు ఇచ్చిందని తాను కూడా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నూతన కమిటీని అభినందించి రావుల.చంద్రశేఖర్ రెడ్డి. నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ కమిటీకి మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల. అశోక్,మాణిక్యం,చంద్రశేఖర్ నాయక్,మహేశ్వర్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సదుర్ల.రమేష్,మనిగిల్ల.సత్యం,కోకిల.వెంకటేష్, సదుర్ల.ఆంజనేయులు,సంపత్,సిమ్లా.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## మహానందిలో ఆకతాయిల ఆగడాలు..

- ద్విచక్ర వాహనాల టైర్లు కోస్తున్న వైనం..

**టీ మీడియా, ఆగష్టు 07, మహానంది:**
మహానంది గ్రామంలోని ఈశ్వర్ నగర్ లో ఆకతాయిలా ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఎన్నారై కుర్ర వెంకయ్య చౌదరి నివాసం ముందు గతంలో కొత్త ద్విచక్ర వాహనం టైర్లు ఆకతాయిలు కోసివేయడం జరిగింది. గత రెండు రోజుల క్రితం అదే నివాసం వద్ద భజంత్రీ నాగరాజు అనే వ్యక్తి ఇంట్లోకి వెళ్లి, లైట్లు వేసి బయటకు వచ్చే సమయానికి తన ద్విచక్ర వాహనం యొక్క టైర్లు కోసివేయడం జరిగిందని తెలిపారు. పోలీసులు ఈ ఆకతాయిలకు అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య

**టీ మీడియా, ఆగస్టు 7, పెద్ద దోర్నాల :**
దోర్నాల మండలం జమ్మి దోర్నాల గ్రామానికి చెందిన వడ్డెల్లి కోటేంద్ర (26) అనే వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పెద్ద దోర్నాల ఎస్సై. అంకమ్మరావు సంఘటన స్థలానికి వెళ్లి పరిసరాలు పరిశీలించారు,మృతుని ఆత్మహత్య కు దారి తీసిన పరిస్థితులు తనకు సొంత పొలం మూడు ఎకరాలు ఉండగా మరోఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి, పత్తి సాగు చేసారు.అప్పుల బాధ తో ఆత్మహత్య చేసుకున్న కోటీంద్ర, మృతునికి ఇద్దరు ఆడపిల్లలు భార్య ఉన్నరు. కుటుంబ యజమాని మృతితో ఆ కుటుంబంలో విషాదం నిండుకుంది,పోలీస్ లు మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నరు.



## తేనెకంటే శ్రేష్టం తల్లి పాలు

**టీ మీడియా, ఆగస్టు 7,పెద్ద దోర్నాల :**
దోర్నాల్లోని ఎస్సీ కాలనీ అంగన్వాడి స్కూల్ సెంటర్ కోడ్407 నందు మరియు అమ్మవారి శాల వీధి అంగన్వాడి కేంద్రం సెంటర్ కోడ్ 404నందు ఇందిరానగర్ -1 ఇందిరా నగర్ -2 అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు పెద్దదోర్నాలలోని స్థానిక ఎస్సీ పాలెం అంగన్వాడి కేంద్రం సెంటర్ కోడ్ 407నందు సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడీ కార్యకర్త సునీత, భాగ్యలక్ష్మి దేవి , అమల, వెంకట రత్నమ్మ, బీబీ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో సూపర్వైజర్ అంజమ్మమాట్లాడుతూ ..పుట్టిన బిడ్డకు తల్లిపాలుదేవుడు అందించే గొప్ప వరమని, బిడ్డకు పౌష్టిక ఆహారం అందడంతో పాటు ఒక వ్యాక్సిన్ ల తల్లిపాలు ఉపయోగపడతాయని తెలియజేశారు. వారోత్సవాలు ముగింపు సందర్భంగా స్థానిక పెద్ద దోర్నాల ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం నందు సామూహిక శ్రీమంతాలు నిర్వహించినట్లు సూపర్వైజర్ అంజమ్మ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పి . మల్లీశ్వరి దేవి, వెంకట రత్నమ్మ,బిబి, భాగ్యలక్ష్మిదేవి సునీత, షేక్ ముంతాజ్, ఎంపీపీ స్కూల్ టీచర్ హసీనా, హెడ్మాస్టర్ బీ రామకృష్ణనాయక్, అనూష, అమల, ప్రిస్కిల్లా,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభం

**టీ మీడియా, ఆగస్టు 7, ఖమ్మం**
విజయలక్ష్మి నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో 'ఖమ్మం జిల్లా అభ్యుదయ పద్మశాలి సంక్షేమ సంఘం యొక్క కార్యాలయంను సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ వెలిగేటి చంద్రమోహన్ గారు ప్రారంభించినారు. ముఖ్య అధితిగా త్వరలో జరగబోయే రాష్ట్ర సంఘం అధ్యక్ష ఎన్నికల సందర్భంగా ఖమ్మం జిల్లా ఎన్నికల అధికారి శ్రీ జి.సూర్యప్రకాష్ రావు హాజరయ్యారు. 18-8-2024న జరిగే రాష్ట్ర సంఘం అధ్యక్షుల ఎన్నికను సజావుగా, ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమానికి మహిళనాయకురాలు శ్రీమతి కొండా పద్మ గారు, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు జల్లా వెంకటేశ్వర్లు, గజేందుల నాగేశ్వరావు, మరియు ఖమ్మం పట్టణ అధ్యక్షులు శ్రీ రుద్ర బిక్షం, నాయకులు శ్రీ అనాసి రాధాకృష్ణ, ఉదారి సాయి,జల్లా నాగేశ్వరావు, భోగా మురళి, కొండలరావు, గుడూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## చెట్లు పెంపకం పై అవగాహన

**టీ మీడియా, ఆగస్టు 7, పెద్దదోర్నాల :**
భారతదేశంలోని అటవీ యేతర ప్రాంతంలో చెట్ల పెంపక కార్యక్రమం పెద్ద దోర్నాల.మండలంలోని .పెద్ద బొమ్మలాపురం గ్రామంలో, కటకానిపల్లె.దోర్నాల మండలం లో అవగాహన,శిక్షణ సదస్సు రైతులకు ఆగస్టు 7 న ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా రైతులకు ఆగ్రోఫారెస్ట్రీ మీద అవగాహన మరియు శిక్షణ సదస్సు లో వివిధమైన మొక్కలు ఎలా నాటాలి, అడవి జాతి మొక్కలు అలానే ఉద్యానవన మొక్కలను అగ్రికల్చర్ భూమి లో ఎలా నాటితే దాని వల్ల వచ్చే ఉపయోగాలను రైతులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ కే .నీల నాయక్ . మరియు ట్రీస్ ఔట్సైడ్ ఫారెస్ట్ ఇన్ ఇండియా(తోపీ ) టీ.ఓ ఎఫ్ .ఐ. ప్రోగ్రాం స్టేటే అసోసియేట్ ప్రతాప్ .నేతృత్వంలో జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యాన అధికారి పి.ఆది రెడ్డి . అదే విధంగా అగ్రికల్చర్ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడరు.ఆగ్రో ఫారెస్ట్ గురించి విలువైన సమాచారాన్ని రైతులకు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది రైతులు పాల్గొన్నారు.



## హవెల్స్ కంపెనీ నకిలీ కరెంట్ వైర్లు స్వాదీనం

- ఆల్వాల్ ఈశ్వర్ ఎలక్ట్రానిక్స్ పై కేసు నమోదు

**టీ మీడియా,ఆగస్టు 7,హైద్రాబాద్ బ్యూరో :**
నిన్న హార్పిక్,నేడు హవెల్స్ నఖిలి కరెంట్ వైర్లు హైద్రాబాద్ కేంద్రం గ కేటుగా ళ్ల చేలరేగి పోటున్నారు.వారికీ సమందిత కంపెనీ వారి విజిలెన్స్ వారు పోలీస్ ల సహకారం తో చెక్ పెదుతున్నారు..వివరాలు లోకి వెళితే...ప్రముఖ కరెంట్ వైర్లు కంపెని హవెల్స్ కి చెందిన పేరున నఖిలి కరంట్ వైర్లు మార్కట్ అమ్మకం జరుగుతుంది అని యాజమాన్యం కు సమాచారం అందింది.ఈ మేరకు రంగం లోకి దిగిన హవెల్స్ కంపెనీ విజిలెన్స్ విభాగం అధికారిక ప్రతినిది, విజయవాడ కు చెందిన జి వినోద్ రంగం లోకి దిగారు. సైబరబాధ్ పోలీస్ కమిషనర్ పరిధి లోని హైదరాబాద్ ఆల్వాల్ లో ఉన్న ఈశ్వర ఎలక్ట్రానిక్స్ లొ హవెల్స్ కంపెనీ నకిలీ లేబుల్ తో కరెంట్ వైర్ లు అమ్మకం భారీగా చేస్తున్నారు అని గుర్తించారు.ఈ మేరకు స్థానిక పోలీస్ కి పిర్యాదు చేశారు..పోలీస్ లు తో కల్సి జాయింట్ ఆపరేషన్ ఈశ్వర్ ఎలక్ట్రానిక్స్ లొ చేసారు.భారీగా నకిలీ వైర్లు స్వాదీనం చేసుకోన్నారు.అక్కడి ఏ ఎస్ ఐ ఊటుకూర్ మహేష్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.





## పట్టణంలో సిటీ బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

- ఆర్టీసీ బస్సు నడిపిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
ఆయన ఒక నూతన ఎమ్మెల్యే హంగు ఆర్భాటం నేను ఎమ్మెల్యే నన్నా అహంభావం ఆయనలో మచ్చుకైన కనిపించవు.సాధారణ ప్రజానికంతో సామాన్యుడిలా కలిసిపోతాడు. విద్యార్థుల, ఉద్యోగుల ప్రజల ఇబ్బందుల దృష్టిలో ఉంచుకొని వనపర్తి పట్టణంలో సిటీ బస్సు ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలో లోకల్ సర్వీసును ప్రారంభించారు. ప్రారంభించారు అంటే ఏదో రిబ్బన్ కట్ చేసి వెళ్ళిపోలేదు ఆయన పట్టణంలో 10 కిలోమీటర్ల బస్సును డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లారు.ఎమ్మెల్యే డ్రైవింగ్ చేస్తున్నాడన్న విషయం ఒక్క నిమిషంలో పట్టణ మొత్తంలో హాట్ టాపిక్ గా మారిపోయింది. దాంతో డ్రైవింగ్ చేసే ఎమ్మెల్యేలను చూసేందుకు పట్టణవాసులు, ప్రజలు ఎగబడి పోయారు. ప్రజలతో మమేకమే ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి వనపర్తి ఎమ్మెల్యేగా రావడం వనపర్తి నియోజకవర్గానికి శుభసూచకమని వారు ఎమ్మెల్యేని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని మొదటగా వనపర్తి పట్టణ విద్యార్థుల, సామాన్య ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఈ బస్సును ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, పీసీసీ డెలిగేట్ వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఆలయానికి దారి ఇవ్వకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం

- హిందూ వాహిని

**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో అత్యంత శక్తివంతమైన జములమ్మ గుడి దారి కొరకు హిందువుల దీక్ష. ఆలయా దారి కొరకు మెకానిక్ శ్రీను మంగళవారం చేస్తున్న దీక్ష లో హిందూ వాహిని పట్టణ శాఖ తరుపున పట్టణ కన్వీనర్ నంద కుమార్ యాదవ్ దీక్ష కి కూర్చున్న నాయకులను పూల మాలలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నంద కుమార్ మాట్లాడుతు 100 యేళ్ళ చరిత్ర గల స్థానిక పట్టణం లోని అత్యంత పవిత్రమైన జములమ్మ దేవత ఆలయానికి దారి ఇస్తాం గత ప్రభుత్వం హామీలు ఇచ్చి రాత్రికి రాత్రే స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టడం జరిగింది. ఈ యొక్క వేదన స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకోకొని పోవడం జరిగింది. కేవలం కొంత మంది నాయకుల వల్ల దుష్ప్రచారం వలన హిందువుల మధ్య చీలికలు తెచ్చి రాజకీయం చేస్తున్నారనీ ప్రస్తుతం నాయకులకు ఇతర మత పరమైన ఓట్ల మీద అన్న శ్రద్ధ హిందువుల పైన కానీ లక్షల మంది దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకుంటున్నా అలాంటి మహిమ గల ఆలయా పట్ల కానీ చిత్త శుద్ధి లేదు. అంతే కాదు స్థానిక మున్సిపల్ అధికారులు కూడా మాట మార్చి దారి ఇవ్వట్లేదునని వాపోయారు. హిందువుల సహనాన్ని పరిక్షించకండి అని తొందర్లోనే ఆలయానికి దారి ఇవ్వకపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ మూర్తి ,అర్జున్ ,చంటి గౌడ్ , సాయి, వినయ్,విక్కీ, తదితర హిందూ వాహిని కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున సహాయ అందిస్తాం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలోని చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నేత కార్మికులతో కలిసి చేనేత దినోత్సవాన్నీ జరుపుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో చేనేతరంగాన్ని ప్రోత్సహించడానికి ప్రతి సోమవారం అధికారులు చేనేత వస్త్రాలను ధరించే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో ఉత్పత్తి చేసిన చేనేత చీరలను కలెక్టరేట్లో ప్రదర్శనకు ఉంచే విధంగా సూచిస్తామని తెలిపారు. చేనేత కార్మికులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు.అన్ని పారిశ్రామిక సంఘం వెల్టురు కు రూ. 20,04,410 ల పావుల వడ్డీ సబ్సిడీ చెక్కును అందజేసారు. అనంతరం చేనేత దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనపరిచిన కొత్తకోట విద్యార్థులకు, చేనేత కార్మికులకు ప్రశంసా పత్రాలు, మెమెంటొ లతో సత్కరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి.డి.ఆర్డీవో ఉమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ, అడిషనల్ డి.ఆర్.డి. ఒ సెర్ప్ భీమయ్య, చేనేత కార్మికులు, గెలుపొందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్సై గోపాల్

**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు వివరించాలని కొల్లాపూర్ పట్టణ -2 ఎస్సై గోపాల్ అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు అంశాలపై బుధవారం శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై గోపాల్ , అవగాహన సదస్సు నిర్వ హించారు అనంతరం.శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తుందని సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువకులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా క్రమశిక్షణతో చదువుకుని స్థిర పడాలని చెప్పారు. ఆపదలో ఉన్న వారు టోల్ ఫ్రీం నంబర్లు 108, 100, 1093, 181లకు ఫోన్ చేసి పోలీసు, ఇతర శాఖల యంత్రాంగం సేవలను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలోకళాశాల హెడ్ కానిస్టేబుల్ కిషన్ సింగ్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ గర్ల్స్ అథ్లెటిక్స్

**టీ మీడియా,ఆగస్టు 7 ,పెద్ద దోర్నాల :**
దోర్నాల దోర్నాల మండలంలోని ఈరోజు హైస్కూల్ లో ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ గర్ల్స్ అథ్లెటిక్స్ గేమ్స్-బాలికలకు నిర్వహించడం జరిగింది. ఆర్డిటి సంస్థ ప్రతి సంవత్సరం.. ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తుంది. చదువుతోపాటు క్రీడలు కూడా మానసిక మనోధైర్యాన్ని నింపడానికి సంస్థ వారిలో దాగిన నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగుతుంది. ఈ గేమ్స్ లో పాల్గొన్న వారికి మెడల్స్ ప్రధానం చేయడం జరిగింది.వీరిలో మొదట వచ్చిన వారిని అనంతపూర్ స్పోర్ట్స్ అకాడమీకి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నిరంజన్ సార్ డైరెక్టర్, రీజినల్ డైరెక్టర్ నాగరాజు, దోర్నాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, ఆర్డిటీ దాదా డైరెక్టర్, వంశీ, గోపాల్, వేమయ్య, రాజరత్నం ఈరోజు ఆర్డిటి ఆధ్వర్యంలో రూరల్ గర్ల్స్ అథ్లెటిక్స్ గేమ్స్-బాలికలకు నిర్వహించడం జరిగింది. ఆర్డిటి ప్రతి సంవత్సరం.. ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తుంది. చదువుతోపాటు క్రీడలు కూడా మానసిక మనోధైర్యాన్ని నింపడానికి సంస్థ వారిలో దాగిన నైపుణ్యాన్ని వెలికితీయడం జరుగుతుంది. ఈ గేమ్స్ లో పాల్గొన్న వారికి మెడల్స్, సర్టిఫికెట్స్.. ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో నిరంజన్ సార్ డైరెక్టర్, రీజినల్ డైరెక్టర్ నాగరాజు, దోర్నాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి,దాదా డైరెక్టర్, వంశీ, గోపాల్,అట్ల వేమయ్య రాజరత్నం పాల్గొనడం జరిగింది.



## బంగ్లాదేశ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ సహా ఆరుగురు రాజీనామా

**టీ మీడియా, ఆగస్టు 7,ఢాకా :**
దేశంలో అనిశ్చితి నెలకొనడంతో బంగ్లాదేశ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ ఖాజీ సయేదుర్ రెహమాన్ సహా ఆరుగురు ఉన్నతాధికారులు బుధవారం రాజీనామా చేశారు. హింసాత్మక పరిస్థితుల అనంతరం దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలన్నీ తిరిగి తెరుచుకున్న రెండో రోజు ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనల్లో పలువురు బ్యాంకు ఉద్యోగులు కూడా పాల్గొన్నారు.డిప్యూటీ గవర్నర్ రెహమాన్ గదికి చేరుకున్న ఆందోళనకారులు ఆయన రాజీనామా చేయాలని ఒత్తిడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో ఆయన రాజీనామా పత్రంపై సంతకం చేసి బ్యాంకు నుండి బయటకు వచ్చినట్లు చెప్పారు. ఆగ్రహించిన అధికారులు డిప్యూటీ గవర్నర్లు నూరున్ నహర్, ఎండి ఖుర్షీద్ ఆలం, ఎండి హబీబుర్ రెహమాన్‌లను ఖాళీ కాగితాలపై సంతకం చేయమని ఒత్తిడి చేశారు. అనంతరం బ్యాంక్ సలహాదారు అబు ఫరా నాసర్ మరియు బంగ్లాదేశ్ ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (బిఎఫ్ఐయు) హెడ్ మసూద్ బిస్వాస్‌లను కూడా రాజీనామా చేయాలని ఒత్తిడి చేశారు.వీరంతా కాంట్రాక్ట్ ప్రాతిపదికన బంగ్లాదేశ్ బ్యాంకులో నియమితులయ్యారు. ఆందోళన చేస్తున్న అధికారులు వారిని సెంట్రల్ బ్యాంకులో అనర్హమైన వ్యక్తులుగా ప్రకటించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ చౌదరిని బ్యాంక్ బాధ్యత అధికారిగా నియమించారు.తనను ప్రభుత్వం నియమించిందని, ప్రభుత్వం ఆదేశిస్తే తాను రాజీనామా చేస్తానని, లేదా తొలగించినా ఆమోదమేనని డిప్యూటీ గవర్నర్ కాజీ సయేదుర్ రెహమాన్ పేర్కొన్నారు. కానీ ఈ విధంగా రాజీనామా చేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడి చేయడం సమంజసం కాదని అన్నారు.షేక్ హసీనా సోమవారం దేశాన్ని విడిచి వెళ్లిన తర్వాత మరో గవర్నర్ అబ్దుర్ రూఫ్ తాలూక్దర్ బ్యాంకుకు హాజరుకాలేదు. నియంత హసీనాకు స్నేహితులుగా ఉన్నవారంతా రాజీనామా చేయాల్సిందేనని బుధవారం సెంట్రల్ బ్యాంక్ అధికారులు డిమాండ్ చేశారు.ఈ పరిస్థితిపై మానవ వనరుల విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్పందించలేదని స్థానిక మీడియా తెలిపింది

## చేనేత వస్త్రధారణ భారతీయ సంస్కృతి సాంప్రదాయం

**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**
చేనేత వస్త్రాదారణ భారతీయ సంస్కృతి సాంప్రదాయమని, అగ్గిపెట్టిలో పట్టే చీరను నేయడం చేనేత కార్మికుని గొప్పతనం అని పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ ఉన్ని చేనేత సహకార సంఘం ప్రెసిడెంట్ చింతల వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో చింతల వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చింతల వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణలో చేనేతకు ఘనమైన చరిత్ర ఉందని, చేనేత రంగంపై వేల కుటుంబాలు ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నావని అన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులను ప్రోత్సహించాలని తెలిపారు. చేనేత కార్మికులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేనేత సన్మాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.



## చిరుత సంచారం.. భయం గుప్పెట్లో గిరిజనులు..

- గిరిజనుల పై దాడికి ప్రయత్నించిన చిరుత..

**టీ మీడియా, ఆగస్టు 7, మహానంది:**
మహానంది సమీపంలోని అయ్యన్నగర్ నుంచి చెంచులక్ష్మి గూడానికి వెళ్లే దారి మధ్యలో అరటి తోటల వద్ద కాపలా ఉన్న గిరిజనులపై మంగళవారం రాత్రి చిరుత పులి వెంబడించి దాడికి ప్రయత్నించిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఈదమ్మ, గురమ్మలు మాట్లాడుతూ.. అరటి తోటల వద్ద కాపలా ఉన్నామని, అదే సమయంలో చిరుత పులి వెంబడించడంతో, కేకలు వేసి, శబ్దాలు చేయడంతో పారిపోయిందని తెలిపారు.అటవీ శాఖ అధికారులు మాత్రం చిరుతను బంధించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని,చిరుతపులి సంచారంతో ,ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదిస్తున్నామన్నారు. మహానంది క్షేత్రం మరియు పరిసర గ్రామాల్లో సుమారు గత రెండు నెలలుగా చిరుత సంచారంతో, భక్తులు, గ్రామస్తులు, భయాందోళనలకు గురి అవుతున్నారు.ఎవరికో ఒకరికి ప్రాణహాని జరిగితే గాని, చిరుతను బదించేందుకు చర్యలు తీసుకోరా అని ప్రజలు వాపోతున్నారు. అటవీ శాఖ అధికారులు మాత్రం చిరుతను బంధించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అటవీ శాఖ అధికారులు పులిని బంధించడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారో, అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నత అటవీశాఖ అధికారులు చొరవ తీసుకొని, చిరుతను బదించేందుకు చర్యలు చేపట్టి,చిరుత భారీ నుండి కాపాడాలని కోరుతున్నారు.



## చేనేత వస్త్రాలు ధరిద్దాం చేనేతను కాపాడుకుందాం

- మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద

**టీ మీడియా, ఆగస్టు 7, పోచంపల్లి :**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద . యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. చేనేత కార్మికులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని చెప్పారు. అనంతరం చేనేత మహిళా కార్మికుల సమయాలను అడిగి తెలుసుకుని అండగా ఉంటామని భరోసా కల్పించారు. జియో ట్యాగ్ ఉన్న మహిళలకు చేనేత అనుబంధ కార్మికుల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.



# చర్మకారుల దిక్కులేని బతుకులు

- సబ్సిడీ లోన్ ఇచ్చి ఆదుకోవాలని ఆవేదన


**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**



ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు అందరూ చెప్పులు లేకుండా ప్రపంచాన్ని తిరగలేరు. మనలో చాలా మందికి చెప్పులు జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. అవి మన పాదాలను వాతావరణం, నేల మనం అడుగు పెట్టకూడదనుకునే వాటి నుండి రక్షిస్తాయి. మన చెప్పులు బూట్లు ఎన్ని కంపెనీలు తయారు చేసిన చివరకు వాటిని చెప్పులు కుట్టే వ్యక్తి ద్వారా మరమ్మతులు చేయించాలి. పాదరక్షలను రిపేర్ చేస్తారు, పునరుద్ధరిస్తారు. ఇది చాలా కాలం క్రితం గరిష్ట స్థాయికి చేరుకున్న ప్రపంచంలోని పురాతన వృత్తులలో చెప్పులు కుట్టడం ఒకటి, కానీ ఇప్పటికీ బలంగా కొనసాగుతోంది. కానీ చెప్పులు కుట్టే వాళ్ళ పరిస్థితి నేటికీ మారలేదు. నేటికీ మూడు పూటలా తిండి తినలేని పరిస్థితి. రోడ్డుమీద పెద్ద షాపు ముందు ఒక చిన్న గొడుగు పెట్టుకొని, తగఖాలు వేసుకుని వనపర్తిలో ఏళ్లుగా చెప్పులు కుట్టే వృత్తి(చర్మకార)పై జీవిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్ని ప్రభుత్వాలకు విన్నవించుకున్న ప్రభుత్వాలు మారుతున్న వారి సమస్యలకు పరిష్కారం అందని దాక్షగానే ఉంది. వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌరస్తా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, గాంధీ చౌక్, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఎండ, వానకు, చలికి, కష్టాలు పడుతూ చెప్పులు కుడుతూ జీవిస్తున్నారు. ఒక్కొక్కకి రోజు ఉదయం నుంచి రాత్రి వరకు కష్టపడ్డ ఆదాయం రూ. వంద కూడా మించటం లేదన్నారు. చాలీచాలని ఆదాయంతో దుర్భర జీవితం గడుపుతూ కాలం వెలదీస్తున్నారు. ప్రభుత్వం చెప్పులు కుట్టే వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . గిరాకీ లేనప్పుడు భోజనానికి డబ్బు లేక చాయ్ తాగి కడుపు నింపుకుంటున్నా చర్మకారులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వం వారికి పనిముట్లు, ముడి సరుకు ( చర్మం, లెదర్ ) బ్యాంకుల నుంచి లక్ష రూపాయల రుణం, నీడ కోసం షాపులు ఇవ్వాలి. చెప్పులు కుట్టే పని వల్ల త్వరగా రోగాల బారిన పడి చనిపోతున్నారు. కావున ప్రత్యేక వైద్య వసతి కల్పించాలి. చాలా మందికి ఉండడానికి ఇండ్లు లేవు. కావున వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. చాలామందికి ఆసరా పింఛన్లు కూడా లేవు . ప్రతి ఒక్కరికి నెలకు రూ. పదివేల రూపాయల పింఛన్ ఇవ్వాలి. గ్రామంలో వారం మొత్తం వారు కష్టపడి చెప్పులు కుట్టుకొని సంత రోజులలో సంతలో చెప్పులు అమ్మడానికి వస్తే ఉదయం నుంచి రాత్రి వరకు కూర్చొని అమ్ముతే వెయ్యి రూపాయలు కూడా రావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ రకాల చెప్పుల కంపెనీలు మార్కెట్లోకి రావడంతో వారి వృత్తి పూర్తిగా అంతరించిపోకుండా వారికి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు చర్మకారులు వారి ఆవేదన వ్యక్తం చేశారు.

## కథల పోటీ ఫలితాల విడుదల చేసిన కలెక్టర్

**టీ మీడియా ,ఆగస్టు 7, ఓదెల:**



ఎద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కొమిర వాసి అయిన కొత్తిరెడ్డి వినోద స్మారకంగా, శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ %ఆ% సైన్స్ కళాశాల కరీంనగర్ తెలుగు విభాగం మరియు మా సోషల్ వెల్ఫేర్ అసోసియేన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కథల పోటీ ఫలితాలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ లాల్ కలెక్టరేట్ కార్యాలయంలో విడుదల చేసారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువతను పెడదారి పట్టిస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలన పై కొమిరె గ్రామానికి చెందిన శ్రీమతి కొత్తిరెడ్డి వినోద స్మారకంగా జాతీయ స్థాయి కథల పోటీ నిర్వహించడం అభినందనీయం అన్నారు, పోటీల నిర్వాహకులు అసోసియేట్ ప్రొఫెసర్ డా. కొత్తిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ బొంబాయి, మద్రాసు, ఆంధ్ర ప్రాంతాల నుండి మొత్తం 45 కథలు వచ్చాయని వాటిని పారదర్శకంగా మూల్యాంకనం చేసి ఫలితాలు వెళ్ళడించినట్లు తెల్పారు,త్వరలో ఈ కథలను పుస్తక రూపంలో ముద్రిస్తామన్నారు. పోటీ విజేతలు గుడిపాటి వెంకట హేమలత ప్రథమస్థానం, కృష్ణమాచార్యులు ద్వితీయ స్థానం, గాజోజు నాగభూషణం తృతీయస్థానం కాగా మరో ముగ్గురిని కన్సోలేషన్ బహుమతలకు ఎంపిక చేసారు.



## ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన వరద..

- 70 గేట్లు ఎత్తి నీటి విడుదల

**టీ మీడియా, ఆగస్టు 7,విజయవాడ:**

శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో ప్రకాశం బ్యారేజీకి వరద పోటెత్తుతోంది. దీంతో బ్యారేజీలోని మొత్తం 70 గేట్లను ఎత్తి 73,227 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు కాల్వల ద్వారా 13,477 క్యూసెక్కుల నీటిని విడిచిపెడుతున్నారు. సాయంత్రం లేదా రాత్రికి లక్షన్నర క్యూసెక్కులకు చేరుకునే అవకాశ ముందని అధికారులు తెలిపారు. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు.

## స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమం లో తాహాసిల్దార్

**టీ మీడియా ,ఆగస్టు 7 ,చిన్నంబావి:**



చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామం లో స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసిల్దార్ ఎండీ ఇక్బాల్,గ్రామం లోని పల్లె ప్రకృతి వనం లో మొక్కలు నాటారు. ఈ స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం లో తహసిల్దార్,తో పాటు పంచాయితీ కార్యదర్శి రమేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి యుగంధర్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆత్మహత్య

**టీ మీడియా ఆగస్టు 7 గోదావరిఖని ప్రతినిధి:**



పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, సింగరేణి రిటైర్డ్ కార్మికుడు నాయిని మదనయ్య బుధవారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హనుమాన్ నగర్ లోని తన క్వాటర్ లో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన మరణ వార్తతో జర్నలిస్టులు ,ఆయా పార్టీల నాయకులు దిగ్భ్రాంతికి లోనయ్యారు. సింగరేణిలో పదవి విరమణ అనంతరం ఇల్లు నిర్మాణం విషయంలో ఓ బిల్డర్ వద్ద డబ్బులు పెట్టడం ఇంకా పలు కారణాలను ఆయన సూసైడ్ నోట్లో పేర్కొన్నారు. తన మిత్రులైన స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, జర్నలిస్టు మిత్రులు తన కుటుంబానికి అండగా నిలిచి ఆదుకోవాలని ఆ లేక లో కోరారు. మధునయ్యకు భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

**టీ మీడియ ఆగస్టు 7, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం బెక్కెం గ్రామం లోని అంగన్వాడి కేంద్రం లో టీచర్స్ జయమ్మ, పుష్పవతి, ఆధ్వర్యం లో తల్లి పాల వారోత్సవాల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రత్యేక అధికారి రాఘవేంద్ర, పంచాయితీ కార్యదర్శి గోపాల్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు తల్లి పాలు బిడ్డకు పోషక ఆహారం ఇవ్వడమే కాకుండా పిల్లలను తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా భద్రత నిస్తుందని మొదటి టీకాగా పని చేస్తాయి. తల్లి పాలు కాన్పు తర్వాతే మొదటి రెండు మూడు రోజుల్లో వచ్చే ముర్రి పాలు చాలా ముఖ్యమైనవి ఇందులో ఉండే పోషకాలు బిడ్డ రోగ నిరోధక శక్తి ని పెంపొందించడానికి దోహదపడతాయని అన్నారు. తల్లి పాలల్లో విటమిన్ ఏ అధిక శాతంలో ఉండడం వల్ల శిశు వు కళ్లు ప్రశాంతంగా ఉంటాయని, ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధిక, ఆశ వర్కర్లు పుష్పావతి,గౌరమ్మ,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ఇంజనీర్‌గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

**టీ మీడియా ,ఆగస్టు 7, ఓదెల:**



పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం లోని గుంపుల ప్రభుత్వ పాఠశాలలో 2012వ సంవత్సరంలో10వ తరగతి విద్యను అభ్యసించిన గట్టు సౌమ్య తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పోటీ పరీక్షలో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగం సాధించింది,గుంపుల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కీ. శే. గట్టు రాములు, సునీత దంపతుల రెండో కుమార్తె సౌమ్య, స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో అత్యధిక జిపిఏ సాధించి బాసరలోని ట్రిపుల్ ఐటీ లో సీటు పొంది బీటెక్ పూర్తి చేసింది,అనంతరం జేఎన్టీయూలో ఎంటెక్ సైతం పూర్తి చేసి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయి పంచాయితీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించింది,మారుమూల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన నిరుపేద కుటుంబానికి చెందిన బాలిక ఇంజనీరుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు,తమ పాఠశాల పూర్వ విద్యార్థిని గట్టు సౌమ్య పట్టుదలతో శ్రమించి కఠినమైన పోటీ పరీక్షల్లో నెగ్గి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల గుంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలఇన్చార్జి,ప్రధానోపాధ్యాయులు సారంగపాణి మరియు ఉపాధ్యాయ బృందం ఆమె కు అభినందనలు తెలియజేశారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

**టీ మీడియా, ఆగస్టు 7, వనపర్తి బ్యూరో :**



కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి మనవడి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీ-మంత్రి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గోపాల్ పేట నమస్తే తెలంగాణ విలేఖరి రాధాకృష్ణ తండ్రి రిటైర్డ్ ఫారెస్ట్ ఎస్.ఓ జనంపల్లి.గోపాల్ రెడ్డి దశదిన ఖర్మ పొలికేపాడు గ్రామములో జరిగింది. ఈ కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## కుక్కల నుండి ప్రజలను రక్షించాలి

**టీ మీడియా ,ఆగస్టు 7, ఎండపల్లి:**




బిజెపి ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడి వాటిని నియంత్రించాలని, బుధవారం స్థానిక డిప్యుటీ ఎంఆర్ఓ అనిల్ కుమార్ కు భాజపా పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొమ్ము రాంబాబు మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలల్లో గుంపులు గుంపులు గా పిచ్చి కుక్కలు తిరగుతు దారిన పోయే వాళ్ళను, పాఠశాలకు వెళ్లే విద్యార్థులను,వ్యవసాయ పనులకు వెళ్లే వారిని,దారినవెళ్లే ద్విచక్ర వాహన దారులను కరుస్తూ,అరుస్తూ,ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని. వీటిద్వారా ఎంతో మంది పట్టణాలల్లో, పల్లెలల్లో పిల్లలు చనిపోయారని పెద్దవారు వీటి భారిన పడి హాస్పత్రుల పాలవుతున్నారు అని ఇకనైనా సంబంధించిన అధికారులు స్పందించి తక్షణమే కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్మురాంబాబు,మండల ఉపాధ్యక్షులు గోపనవేణి గంగాచలం,బీజేవైఎం సీనియర్ నాయకులు తిరుమల ప్రమోద్, నాయకులు బద్దపురి హరీష్, కుశనపల్లి నరేష్,మందపల్లి శ్రీనివాస్,పసుపునేటి అనిల్, మ్యాకల సాయి కుమార్, గన్నేరువరం గణేశ్.గోపనవేణి కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసులో 11 మంది నిందితుల అరెస్ట్

**టీ మీడియా, ఆగస్టు 7, మహానంది:**

మహానంది మండలం సీతారామాపురం గ్రామంలోని వైసీపీ కార్యకర్త పసుపులేటి పెద్దసుబ్బరాయుడు ఆలియాస్ (68) పెద్దన్నను దారుణంగా హతమార్చడం జరిగింది. ఈ కేసుకు సంబంధించి 11 మంది నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. బుధవారం నంద్యాల జిల్లా ఎస్పీ అధిరామంగాణా, డీఎస్పీ రవీంద్రనాథరెడ్డిల పర్యవేక్షణలో నంద్యాలపట్టణ ట్రాఫిక్, నంద్యాల గ్రామీణ సర్కిల్ ఇన్చార్జి సీఐ షేక్ ఇస్మాయిల్, మహానంది ఇన్చార్జి ఎస్సై నాగార్జునరెడ్డిల పేర్లతో ఒక ప్రకటనను వెలువరించారు. ఈనెల 3వ తేదీన అర్ధరాత్రి 12.20 గంటలకు పసుపు లేటి పెద్దసుబ్బరాయుడు (68) ఆలియాస్ పెద్దన్నను రాళ్లు, కర్రలు, కత్తులు, ఇనుపరాడ్లతో, బండరాళ్లతో తలపైమోది హత్యచేసిన కేసులో బుడ్డారెడ్డి ప్రభాకరరెడ్డి, వంగాల లక్ష్మీరెడ్డి, వంగాల పుల్లారెడ్డి, బుడ్డారెడ్డిగారి లక్ష్మీ నాగశేఖరరెడ్డి, తాళ్లూరి శ్రీనివాసులు,పెరుమాళ్ల వెంకటరమణ, మైలాపురం రామచంద్రారెడ్డి, దూదేకుల బాలహుస్సేని, జిల్లెల్ల భాస్కర్, గని రంగస్వామి, వంగాల ఈశ్వరరెడ్డిలు ఉన్నారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విపులీకరించారు. మరికొందరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి


**టీ మీడియా, ఆగస్టు7, గోదావరిఖని ప్రతినిధి:**



చేనేత కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధి మార్కండేయ కాలనీలోని మార్కండేయ శివాలయం ఆవరణలో బుధవారం చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత వక్తలు మాట్లాడుతూ చేనేత రంగం జాతీయస్థాయిలో రెండవ అతిపెద్ద ఆర్థిక వనరులుగా వర్ధిల్లుతున్నటువంటి సందర్భాన్ని తెలిపారు. చేనేత రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని వాటికి అనుసరించాల్సినటువంటి పద్ధతులను వక్తలు వివరించారు. కనుమరుగవుతున్న సహకార సంఘాల వ్యవస్థను బలోపేతం చేయాలని, చేనేత రంగాన్ని అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బొద్దుల రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. పలువురు చేనేత కార్మికులు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం, పోపా సంఘం ,మహిళా సంఘం, మరియు యువజన సంఘం, ప్రతినిధులు తోపాటు, పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవలందించిన ఉపాధ్యాయుడుకి వీడ్కోలు

**టీ మీడియా, ఆగస్టు 7 ఓదెల:**



పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని (గొల్లపల్లి ) ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసిన, కేతిరి శ్రీనివాస్, గోదావరిఖని, ప్రాథమిక పాఠశాలకు బదిలీ కాగా,గ్రామస్తులు, పాఠశాలపిల్లలు తోటి ఉపాధ్యాయులు, వారికి ఘనంగా సన్మానం చేశారు, అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ, 11 సంవత్సరాల ప్రయాణం, మూతబడుతుంది ఒక సమయంలో అనుకున్న పాఠశాలను, ఒకరిగా తల్లిదండ్రులకు, ప్రభుత్వ పాఠశాల పై అవగాహన కలిగిస్తూ, పాఠశాల వసతులను వనరులను కాపాడుకుంటూ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న పిల్లలను, పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం, మొదలు చేసి, ఇంగ్లీషులో క్లాసులు మొదలుపెట్టడం జరిగింది, వారు స్కూలుకు వచ్చే సమయానికి నలుగురు పిల్లలతో ఉన్న పాఠశాలను, ప్రస్తుతానికి 28 మంది, పిల్లలతో, పాఠశాలను కొనసాగిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు, శ్రీనివాస్ సార్, గ్రామస్తులతో మమేకమైన, తీరును మరువలేమని గ్రామస్తులు తెలిపారు, బాధతో వీడ్కోలు పలికరు.

## కర్ణాటకలో భారీ వర్షాలు..కుప్పకూలిన కాళీ రివర్ బ్రిడ్జి

**టీ మీడియా, ఆగస్టు 7,కర్ణాటక :**



కర్ణాటకలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బుధవారం తెల్లవారుజామున కాళీ నదిపై నిర్మించిన వంతెన కుప్పకూలింది. అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బ్రిడ్జిపై నుంచి హెవీ లోడ్‌తో లారీ వెళ్లగా వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తో సహా లారీ నదిలో పడిపోంది. తమిళనాడుకు చెందిన డ్రైవర్ బాలమురుగన్ లారీ క్యాబిన్‌పై నిలబడి సాయం కోసం కేకలు పెట్టాడు. దీంతో మత్స్యకారులు డ్రైవర్‌ను రక్షించి ఆసుపత్రికి తరలించారు. ఈ వంతెన గోవా, కర్ణాటక రాష్ట్రాలను కలిపేందుకు 1980లో 66వ జాతీయ రహదారిపై నిర్మించారు.

## సుమక్క చెప్తేనే భూములు కొన్నాం..

- మొత్తుకుంటున్న బాధితులు...

**టీ మీడియా, ఆగస్టు 7, రాజమండ్రి :**



టాలీవుడ్ ప్రముఖ యాంకర్ సుమ కనకాల వివాదంలో చిక్కుకున్నారు. ఆమె ప్రచారం చేసిన రాకీ అవెన్యూస్ సంస్థ బోర్డు తిప్పేయడంతో బాధితులు రోడ్డెక్కారు. తమకు న్యాయం చేయాలంటూ ప్లే కార్డులు పట్టుకొని నిరసన తెలియజేశారు. ఇంతకీ అసలు విషయం ఏంటంటే రాజమండ్రి లో రాకీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మధ్యతరగతి కుటుంబాలకు 26 లక్షలకే సొంత ఇల్లు ఇప్పిస్తామని ఆఫర్ పెట్టాఆ సంస్థకు యాంకర్ సుమ కనకాల ప్రచారం చేశారు. దాంతో ఆ సంస్థను నమ్మిన ప్రజలు లక్షల్లో డబ్బులు చెల్లించి ప్లాట్లు బుక్ చేసుకున్నారు. అలా అందరి నుండి దాదాపు రూ.88 కోట్లు వసూలు చేసిన తరువాత ఇప్పుడు బోర్డు తిప్పేసింది సంస్థ. తీరా మోసపోయామని తెలుసుకున్న బాధితులు రోడ్ ఎక్కారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులతో పాటు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొంతమందేమో కేవలం సుమ కనకాల ఆ సంస్థకు ప్రచారం చేయడం వల్ల ప్లాట్స్ కొన్నామని, ఇప్పుడు వాళ్ళు బోర్డు తిప్పేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి.. సుమ కూడా తమకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

## అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా మిల్లు ప్రారంభం

**టీ మీడియా ,ఆగస్టు 7,ఎండపల్లి:**



మండలం రాజారాంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భాగ్యశ్రీ నేచురల్ ఆయిల్ మిల్ ను బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ యజమాని రమేష్ కు శుభాకాంక్షలు తెలియజేసి స్వచ్ఛమైన నేచురల్ ఆయిల్ బాటిల్స్ కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేచురల్ ఆయిల్ ఎలాంటి కల్తీ లేనిదని దీనిని వాడడం వల్ల ఆరోగ్యానికి చాల మంచిదని ఆయన అన్నారు. నూనెకు సంబంధించిన విత్తనాలు యజమాని ఎంసాని రమేష్ ఆయిల్ మిల్లు వద్దకు తీసుకువెళితే అతను మనముందు నేచురల్ ఆయిల్ ను అందిస్తాడని,ప్రతి ఒక్కరు నేచురల్ ఆయిల్ వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. తదానంతరం యజమాని రమేష్ ఎమ్మెల్యే కు షాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో విజయ్,రమేష్ తిరుపతి,గెల్లు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 33 జీవో తో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం

- ఎమ్మెల్యే హరీష్ రావు

**టీ మీడియా, ఆగస్టు 7,హైదరాబాద్:**



మెడికల్ అడ్మిషన్ల కోసం రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన జీవో 33పై నిప్పులు చెరిగారు మాజీ మంత్రి హరీశ్ రావు. ఈ జీవోతో తెలంగాణ విద్యార్థులు నాన్ లోకల్ అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఏ అంశంపైన కూడా కనీస అవగాహన లేని ప్రభుత్వం.. అడ్డదిడ్డంగా పాలన సాగిస్తోందన్నారు. చివరి నాలుగేళ్లు తెలంగాణలో చదివితే లోకల్ గానే పరిగణిస్తామని చెబుతున్న ప్రభుత్వం.. పొరపాటున మన పిల్లలు బయటకు వెళ్లి రెండేళ్లు చదివితే వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. ప్రభుత్వానికి చేతకాకపోతే గతంలో బీఆర్ఎస్ సర్కార్ తీసుకొచ్చిన జీవోను ఫాలో అయితే సరిపోయేది కదా అంటూ కాంగ్రెస్ సర్కార్ పై నిప్పులు చెరిగారు హరీశ్ రావు. రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలు నిబంధనలతో పాలన అడ్డదిడ్డంగా మారిందని ధ్వజమెత్తారు. మెడికల్ సీట్ల అడ్మిషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు సరిగా లేవని విమర్శించారు. రేవంత్ సర్కార్ తెలంగాణ విద్యార్థు లకు అన్యాయం చేస్తోంద న్నారు. ప్రభుత్వ నిబంధ నలతో తెలంగాణ విద్యార్థు లు నాన్ లోకల్ అయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆయన వాపోయారు. స్థానికులకే 95 శాతం ఉద్యో గాలు దక్కేలా నిబంధనలు మార్చామని గుర్తు చేసిన హరీశ్ రావు.. విద్య విష యంలో కూడా అలా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పదేళ్ల పాటు విద్యా విధానం యధావి ధిగా కొనసాగాలని పునర్వి భజన చట్టంలో ఉందన్నా రు. అందుకే మేము చేయలే కపోయాం అనితెలిపారు. తెలంగాణ విద్యార్థులకు అవకాశం కల్పించాలని కొత్త కళాశాలలో స్థానికేతరులకు అవకాశం ఇవ్వలేదన్నారు. మా ప్రభుత్వ నిర్ణయంతో బి కేటగిరి సీట్లు కూడా తెలం గాణ విద్యార్థులకే దక్కాయ న్నారు. తెలంగాణ రాష్ట్రం స్థానికతను నిర్ధారించుకు నేందుకు ఈ విడత అవకా శం వచ్చిందన్నారు..

## 217, 144 జీవోలు రద్దు

**(మొదటిపేజీ తరువాయి...)**

ఇస్తామన్నారు. సర్వే రాళ్లపై వేసిన మాజీ సీఎం వైఎస్ జగన్ బొమ్మలను చెరిపేయాలని నిర్ణయించామన్నారు.

క్యాబినెట్ నిర్ణయాలు.. మావోయిస్టు పార్టీపై నిషేధం మరో ఏడాది పొడిగింపులి పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖలు విడుదల చేసిన జీవో నంబర్ 217, 144 రద్దు. రిజర్వాయర్, చెరువుల్లో పబ్లిక్ ఆక్షన్ ను రద్దు చేసి స్థానిక మత్స్యకారులకు అవకాశం. ఆంధ్రప్రదేశ్ లో సంతానోత్పత్తి చాలా తక్కువగా ఉంది. దేశ సగటు 2.1 శాతం అయితే రాష్ట్ర సగటు 1.5 శాతం మాత్రమే ఉంది, యంగ్ జనరేషన్ తగ్గే అవకాశం ఉంది, సమతుల్యం సాధించాల్సిన అవసరం ఉంది, అందుకే స్థానిక సంస్థలు, పంచాయతీ రాజ్ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన మినహాయిస్తూ కేబినెట్ తీర్మానం,నూతన వైద్య కళాశాలల్లో 100 సీట్లతో ఎంబీబీఎస్ కోర్సును ప్రారంభించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం, సున్నిపెంట పంచాయతీ నుంచి 274 ఎకరాలు తిరిగి జలవనరుల శాఖకు,ఎక్సైజ్ శాఖ పునర్నిర్మాణం,పలు రాష్ట్రాలను సందర్శించి మెరుగైన నూతన మద్యం పాలసీ తయారు చేయాలని కేబినెట్ నిర్ణయం,అక్టోబర్ 1 నుంచి కొత్త మద్యం విధానం అమలు,అల్పాదాయ వర్గాలకు అందుబాటు ధరలకు నాణ్యమైన లిక్కర్ సరఫరా,పట్టాదారు పాస్ బుక్ లపై ప్రభుత్వ ముద్ర,భూ అక్రమాల వెలికితీతకు నిర్ణయం. రెవెన్యూ అధికారులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశం. 22 ఏకు సంబంధించిన ఫిర్యాదులకు మూడు నెలల్లో పరిష్కారంఅప్పటివరకు 22ఏ భూముల రిజిస్ట్రేషన్ ఆపుదల ఇప్పటికే పూర్తయిన రిజిస్ట్రేషన్లపై విచారణ.జగన్ బొమ్మలను చెరిపేయాలని నిర్ణయం. జనాభా సంఖ్యా రోజు రోజుకూ తగ్గుతోంది. జాతీయ సగటుతో పోల్చినా ఏపీలో జనాభా సంఖ్య తక్కువగానే ఉంది. యువత తగ్గిపోతోందన్న సర్వేలు వస్తున్నాయి. ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ మంది ఉంటే పోటీ చేయకూడదని స్థానిక సంస్థల్లో నిబంధన ఉంది. ఇలాంటి నిబంధనలను రద్దు చేస్తూ బిల్లుకు ఆమోదం తెలిపాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో జనాభా పెరుగదల అవసరం. పిల్లల సంఖ్యపై నిషేధాలు ఉండకూడదని కేబినెట్ భావిస్తోంది. కొత్త వైద్య కళాశాలల్లో అదనంగా 380 పోస్టులకు ఆమోదం. సున్నిపెంట పంచాయతీకి ఇచ్చిన 208.74 ఎకరాల భూమిని రద్దు చేశాం. ఆ భూమిని ఆక్రమించుకునే ప్రయత్నం చేశారు. శ్రీశైలం దేవస్థానం మాస్టర్ ప్లాన్ కోసం వినియోగించుకుంటాం.

**ఎక్సైజ్ శాఖపై చర్చించాం**

ఎక్సైజ్ శాఖ ఏకీకృత పర్యవేక్షణకు నిర్ణయం. మెరుగైన ఎక్సైజ్ పాలసీ రూపొందిస్తాం. గత ప్రభుత్వం సరఫరా చేసిన మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింది. ఇకపై ప్రముఖ బ్రాండ్లను ఏపీ మార్కెట్ లోకి తెస్తాం. అక్టోబర్ నుంచి కొత్త ఎక్సైజ్ పాలసీ. మద్యం ధరలు తగ్గిస్తాం. గత ప్రభుత్వ మద్యం విధానాల వల్ల రూ.18వేల కోట్ల మేర నష్టం వాటిల్లింది. మద్యం ఉత్పత్తి నుంచి అమ్మకాల వరకు గత ప్రభుత్వం గుత్తాధిపత్యం ఉండేలా విధానాన్ని రూపొందించిందని మంత్రి వర్గం అభిప్రాయపడింది. 22-ఏ ఫ్రీ హోల్డ్ చేసి గత ప్రభుత్వం దోపిడీకి పాల్పడింది. భూ సమస్యల పరిష్కారానికి త్వరలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయం. వివాదంలో ఉన్న రిజిస్ట్రేషన్ల పునః పరిశీలన చేయాలని నిర్ణయం. ఇప్పటివరకు 25వేల ఎకరాలు రిజిస్ట్రేషన్లు చేశారు. మూడు నెలల పాటు అసైన్డ్, 22-ఏ రిజిస్ట్రేషన్లపై విచారణ చేపడతాం. 3 నెలల పాటు విచారణ పూర్తయ్యేంత వరకు 22-ఏ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపేస్తాం. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు బుక్కులు ఇస్తాం. సర్వే రాళ్లపై వేసిన వైఎస్ జగన్ బొమ్మలను చెరిపేయాలని నిర్ణయం.

**పిల్లలు ఎంతమంది ఉన్నా పోటీ చేయొచ్చు :** "స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వాళ్లు పోటీకి అనర్హులుగా ఉన్న చట్టాన్ని రద్దు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. మున్సిపాలిటీ, పట్టణాభివృద్ధి, పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉన్న వారు పోటీ చేయొచ్చు. వారిపై ఎలాంటి అనర్హత వేటు ఉండదు. గతంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆ చట్టం అమల్లోకి తెచ్చారు" అని మంత్రి అభిప్రాయపడ్డారు.

**వైఎస్ జగన్ బొమ్మ తొలగింపు.. :** "సర్వే రాళ్లపై మాజీ సీఎం వైఎస్ జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జగన్ ఫొటోతో ఉన్న పాస్ పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని నిర్ణయించింది. త్వరలోనే ప్రభుత్వ రాజముద్రతో ఉన్న కొత్త పాస్ బుక్ లు పంపిణీ చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది" అని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

## పోకిరికి మహిళల దేహశుద్ధి

**టీ మీడియా, ఆగస్టు 7, పెద్దపల్లి బ్యూరో :**



మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన పోకిరికి బుధ వారం మహిళలు దేహశుద్ధి చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ కాలనీలో ఓ పోకిరి మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పట్టుకొని చెట్టుకు కట్టేసి చెప్పులతో దేహశుద్ధి చేశారు. ఇలాంటి వ్యక్తుల వల్ల రోడ్లపై మహిళలు తిరగలేకపోతు న్నారని, మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే తోలు తీస్తామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోకిరిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.